TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 176 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.21.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## 27న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

హైదరాబాద్ అమృత్ తెలంగాణ:ఈ నెల 24 లేదా 27న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలకు జరగబోయే రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై ఆమె మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుర్తించిన పోలింగ్ స్టేషన్ల వారీగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సుల తరలింపునకు సంబంధించి రవాణా తదితర అంశాలపై వారికి పలు సూచనలు చేశారు. టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్లను మ్యాపింగ్ చేయడంపై దిశానిర్దేశం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో వీసీ నిర్వహించనున్నారు. గురువారం ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్లతో, ఈనెల 23న రంగారెడ్డి, మేడ్చల్, ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎన్నికల ఏర్పాట్లు, సన్నద్ధతపై చర్చించనున్నారు.

ఈసీకి లేఖ రాసిన సర్కార్

మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం శనివారమే లేఖ రాసింది. రిజర్వేషన్ల ప్రక్రియ వివరాలను సమర్పించిన నేపథ్యంలో ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నట్టు ఎన్ఈసీకి తెలిపింది. అన్ని జిల్లాల కలెక్టర్లు సమర్పించిన కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మెన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్? సభ్యుల గెజిట్?లను ప్రభుత్వం ఎస్ఈసీకి పంపింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు




పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. దీనికి సంబంధించి తీవ్ర కసరత్తు చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు లాటరీ విధానంలో రిజర్వేషన్లను పూర్తి చేసింది. ప్రభుత్వ అభ్యర్థన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీలు, 2,996 వార్డులకు రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహిం చేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.

ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాల పరిధిలోని జోనల్ ఆఫీసర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు(ఆర్వోలు) అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏఆర్వోలు), కౌంటింగ్ సిబ్బందికి బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఏసీ గార్డ్స్‌లో గల సీడీఎంఏ కార్యాలయంలో టీవోటీలు శిక్షణ ఇస్తారు. వీరికి ఈ నెల 19న ఎంవోటీలు (మాస్టర్స్ ఆఫ్ ట్రైనర్స్) శిక్షణ నిర్వహించిన విషయం విదితమే.

## అందరికీ అవినీతి మరకలు అంటించాలని రేవంత్ ప్లాన్: కేటీఆర్

### రేవంత్‌కు డబ్బుల కట్టలతో దొరికిన నేరచరిత్ర ఉంది

### బాధ్యతాయుతమైన నాయకుడిగా హరీశ్ విచారణకు హాజరు

### అడ్డగోలు సిట్ విచారణల పేరుతో కాంగ్రెస్ తమాషాలు

హైదరాబాద్, అమృత్ తెలంగాణ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డబ్బుల కట్టలతో దొరికిన నేరచరిత్ర ఉందని, అదే విధంగా అందరికీ అటువంటి మచ్చను అంటించాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

"బాధ్యతాయుతమైన నాయకుడిగా హరీశ్ రావు ఇవాళ విచారణకు హాజరయ్యారు. అడ్డగోలు సిట్ విచారణల పేరుతో ఎన్ని రకాల తమాషాలు చేసినా కాంగ్రెస్ పార్టీ హామీల వైఫల్యం, పరిపాలన వైఫల్యంపై ప్రశ్నిస్తూనే ఉంటాం. అధికారం అందలం ఎక్కిచ్చినప్పటికీ రేవంత్ రెడ్డి బుద్ధి మాత్రం బురదలోనే ఉంది. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కామ్ గ్రేస్?.

ఈ మొత్తం ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఒక్క అధికారి కూడా ఇప్పటిదాకా ఎందుకు బయట మాట్లాడలేదు? కేవలం లీకులు ఇచ్చి ఎన్ని రోజులు ఇలా బతుకుతారు? ఎలాంటి ఆధారాలు లేకుండా, అధికారిక సమాచారం లేకుండా ఎన్ని రోజులు ఈ తమాషాలు నడిపిస్తావు రేవంత్ రెడ్డి అసలు ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఒక్క అధికారిక ప్రకటన రాలేదు.

గతంలో హరీశ్ రావుపై నమోదైన అక్రమ ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. హరీశ్ రావు బొగ్గు కుంభకోణంలో బయటపెట్టిన సమాచారం తప్పయితే సంబంధిత మంత్రి, సింగరేణి అధికారులు ఇప్పటిదాకా ఒక్కరూ ఎందుకు మాట్లాడలేదు? కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టిన ప్రతిసారి రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ పనులు చేస్తోంది" అని అన్నారు.

అంచనా విలువకన్నా అధికంగా టెండర్లు..

ఇప్పటిదాకా తొమ్మిది సింగరేణి టెండర్లను ముఖ్యమంత్రి కుటుంబం నియంత్రించిందని కేటీఆర్ ఆరోపించారు. "గతంలో ఎప్పుడూ లేనివిధంగా మైనస్ టెండర్లు పడే చోట అంచనా విలువకన్నా అధికంగా టెండర్లు వేశారు. సింగరేణిని ఒక బంగారు బాతులాగా చూసి దీని నుంచి నిధులు, డబ్బులు కొల్లగొట్టేందుకు ఒక




నిబంధన తీసుకువచ్చారు. టెండర్లు వేసిన కంపెనీ కచ్చితంగా సైట్ విజిట్ చేయాలి అన్న నిబంధన దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్టారు.

సింగరేణి అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ తీసుకోవాలి. సైట్ విజిట్?కు వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గర నుంచి కంపెనీ సమాచారం, ఆ కంపెనీ డైరెక్టర్ల సమాచారం తీసుకుని బెదిరింపులకు దిగారు. మొత్తం సింగరేణి అంశంలో సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డి ప్రధాన ముద్దాయి. ఈ సింగరేణి దొంగతనంలో బీజేపీకి వాటాలు లేకుంటే ఎందుకు స్పందించడం లేదు?

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా బాధ్యత తీసుకోవాలి. కేంద్రం-రాష్ట్రం భాగస్వాములుగా ఉన్న సింగరేణికి తీవ్రమైన ఆర్థిక నష్టం జరుగుతున్నప్పుడు ఎందుకు మౌనంగా కిషన్ రెడ్డి ఉన్నారు? కేంద్ర కోల్ శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయి అని అనుకోవాలి" అని అన్నారు.

## బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం- తెలంగాణ లోనూ అధికారంలోకి వస్తాం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ అమృత్ తెలంగాణ: భారతీయ జనతా పార్టీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేసుకున్నారు. తొలిసారి బంగాల్?, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్? అంటూ చెప్పుకొచ్చారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.బీజేపీ కార్యకర్త అనిపించుకోవడమే నాకు గర్వకారణం: మోదీ అయితే బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్యయుతంగా ఉంటాయని చెప్పారు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్త అని అనిపించుకోవడమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది: ప్రధాని గతంలో ఎల్కే అడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉ



ంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. నాయకత్వం మారినా, గమ్యం మారొద్దు! "బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి,

## ఏఐతో మెరుగైన పాలన




హైదరాబాద్.అమృత్ తెలంగాణ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ద్వారా పాలనను మరింత మెరుగ్గా నిర్వహించవచ్చని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సాంకేతికత వినియోగం వల్ల తెలంగాణలో పౌర సేవలను మరింత సమర్థవంతంగా, వేగవంతంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఇప్పటికే ఏఐ వినియోగంలో రాష్ట్రం ముందు వరుసలో ఉందనీ, దాన్ని మరింత విస్తరించేందుకు విదేశీ పెట్టుబడుల్ని ఆహ్వానిస్తుందని తెలిపారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్)లో పాల్గొనేందుకు మంగళవారం అక్కడకు వెళ్ళిన సీఎం బృందానికి ఘన స్వాగతం లభించింది. తొలిరోజు వాణిజ్య సదస్సులో సీఎం బృందం బిజీబిజీగా గడిపింది. అనేక ప్రముఖ వాణిజ్య సంస్థలతో చర్చలు జరిపారు. సీఎంతో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర ఉన్నతాధికారులంతా వేర్వేరుగా ఆయా ఫోరంలలో తెలంగాణ రైజింగ్ విజన్ 2047 గురించి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయా కంపెనీల ప్రతినిధుల్ని కోరారు. ఈ సందర్భంగా డబ్ల్యూఈఎఫ్ నిర్వహించిన 'ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ బిల్డింగ్ కంపెటీటివ్‌నెస్' అంశంపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి నిర్వహణకోసం వినియోగిస్తున్న సాంకేతికత, ఆర్థిక వసూళ్లు, పట్టణ, గ్రామీణ పరిపాలనలో సాంకేతికత వినియోగం వంటి పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏఐ వినియోగంతో పరిపాలనను ఎలా పరుగులు పెట్టించొచ్చో వివరించారు. ఆ సాంకేతికతకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యత గురించి చెప్పారు. వ్యవస్థలోని మేధస్సే ఒకవైపు సమస్యగా, మరోవైపు పరిష్కారంగా మారుతోందని విశ్లేషించారు. ఏఐని సరైన దిశలో వినియోగిస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఏఐ పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండజాలవని స్పష్టం చేశారు. 2047 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక లక్ష్యం మూడు ట్రిలియన్ డాలర్ల గురించి ప్రస్తావించారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ ప్రాంతాలు అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు. స్మార్ట్ ఫ్యాక్టరీలు, స్థిరమైన ఇంధన వ్యవస్థలు, ఏఐ ఆధారిత సేవలు, స్మార్ట్ సిటీల నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాలపై ఈ సదస్సులో చర్చించారు. సమావేశంలో ఈజిప్ట్ పెట్టుబడులు, విదేశీ వాణిజ్య మంత్రి హస్సన్ ఎల్ఖహతీబ్, ఎమరాల్డ్ ఏఐ సీఈఓ వరుణ్ శివరామ్, ప్రపంచ మేధోసంపత్తి సంస్థ (డబ్ల్యూఐపీఓ) డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, జర్మనీ డిజిటల్ మంత్రిత్వశాఖ మంత్రి కార్ స్టెన్‌వైల్డ్ బెర్గర్, నోకియా సీఈఓ జస్టిన్ హోటార్డ్, హిటాచి సీఈఓ తోషియాకి టోకునాగా తదితరులు పాల్గొన్నారు.

సీఎం బృందానికి ఘన స్వాగతం

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు-2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ప్రతినిధి బందం సోమవారం రాత్రి స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ నగరానికి చేరుకుంది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రతినిధి బందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మదుల్ కుమార్ సీఎం బృందానికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్‌లో నాలుగు రోజులపాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సమావేశాల్లో ఈ బందం పాల్గొంటున్నది. మంగళవారం తొలిరోజు పలు రంగాలకు చెందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం భేటీ అయ్యింది.

పలువురు ప్రముఖులతో సీఎం భేటీ

దావోస్‌లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బందం మొదటి రోజున బిజీ బిజీగా గడిపారు. ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ చైర్మెన్ అలోన్ స్టోపెల్ తో ముఖ్యమంత్రి ఏరేవంత్‌రెడ్డి బృందం భేటీ అయ్యింది. వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారాలపై చర్చించారు. అలాగే ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, డీప్‌టెక్ ఇన్నోవేషన్‌తో పాటు హెల్త్‌టెక్, అగ్రి-టెక్, సైబర్‌సెక్యూరిటీ, ఏరోస్పేస్ వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ స్టార్టప్‌లకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వడంతో పాటు భాగస్వామ్యం పంచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి కనబర్చింది.హైదరాబాద్‌లో నాలెడ్జ్‌హబ్ ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలను ప్రశంసించారు. నెదర్లాండ్స్‌లోని తమ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బందం సందర్శించాలని ఆహ్వానించారు.

భారత్ ఫ్యూచర్ సిటీ కోసం కలిసి పనిచేస్తాం- యూఏఈ

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్‌తౌక్‌అల్ మార్రీ తెలిపా రు. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డితో మంగళవారంనాడాయన భేటీ అయ్యారు. యూఏఈ, తెలంగాణ ప్రభుత్వాల అధి కారులతో సంయుక్త టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో కలిసి పనిచేస్తామని తెలిపారు.

గూగుల్ ఆసక్తి

ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ రంగాల్లో సహకారాన్ని అందించేందుకు గూగుల్ సంస్థ ఆసక్తి వ్యక్తీకరణ చేసింది. ఆ సంస్థ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజరు గుప్తా సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. పలుఅంశాలపై వారిరువురూ సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి నమూనా గురించి వివరించారు.

'యూనిలీవర్' ప్రతినిధుల భేటీ

దావోస్‌లో తెలంగాణ రైజింగ్ బృందంతో యూనిలీవర్ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తు వినియోగరంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్ సంస్థ, హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలపై ఆసక్తి వ్యక్తం చేసింది. ఆసంస్థ చీఫ్ సప్లరు చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్తో సీఎం బృందంతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జీసీసీ ఏర్పాటు అంశంపై చర్చించారు.

## వెనెజువెలా, కెనడా, గ్రీన్‌లాండ్ ను అమెరికాలో కలిపేసిన ట్రంప్- ట్రూత్ సోషల్లో సంచలన పోస్ట్అమెరికా,

అమృత్ తెలంగాణ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలనానికి తెర తీశారు. వెనెజువెలా, కెనడా, గ్రీన్‌లాండ్ ద్వీపంతో కూడిన అమెరికా మ్యాప్‌ను షేర్ చేశారు. ఈ మేరకు ట్రంప్ మంగళవారం ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేసిన రెండు ఫొటోలు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.ఒక పోస్టులో ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్‌మర్, యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ సహా ఇతర నాటో నేతలు కనిపించారు.




అయితే ఆ ఫొటోలో ఓ బోర్డుపై అమెరికా మ్యాప్ ఉంది. ఆ మ్యాప్?లో కెనడా, గ్రీన్‌లాండ్, వెనిజువేలా దేశాలు అమెరికా భాగాలుగా చూపించబడటం ఇప్పుడు సంచలనంగా మారింది.

# నార్నూర్‌లో ‘నాంది’ నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఆరోగ్యకరమైన జీవితానికి స్వచ్ఛమైన నీరు ప్రధానమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ప్రాజెక్ట్ అమృత్ లో భాగంగా నార్నూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో ‘నాంది వాటర్’ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవితానికి స్వచ్ఛమైన నీరు ప్రధానమని, నాంది వాటర్ సంస్థ సౌజన్యంతో సుమారు రూ.11.61 లక్షలతో నూతన వాటర్ ప్లాంట్ ను ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నెలకొల్పడం జరిగిందని అన్నారు. అత్యాధునిక ఊబాతీవ సాంకేతికతతో ఎటువంటి రసాయనాలు వాడకుండా నీరు శుద్ధి అవుతుందని, ప్రతి నెలా నీటి నాణ్యత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆస్పిరేషనల్ బ్లాక్ కింద నార్నూర్ మండలాభివృద్ధికి మొత్తం 2.78 కోట్ల నిధులు మంజూరయ్యాయని, మండల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగం, నాంది వాటర్ సిఈఓ దివ్య, సర్పంచ్ కావేరి, గ్రామ ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పీ.ఎం.ఈ.జీ.పీ ద్వారా స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.






సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి: పీ.ఎం.ఈ.జీ.పీ ద్వారా స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (PMEGP) కింద నార్నూర్ మండలం మాలేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ‘మోడల్ కామన్ సర్వీస్ సెంటర్’ (CSC)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, డిజిటల్ ఇండియా సహకారంతో ఈ యూనిట్?ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (భీంపూర్ శాఖ) సహకారంతో, స్థానిక లబ్ధిదారు రేఖ రూ. 4.20 లక్షల వ్యయంతో ఈ కేంద్రాన్ని నెలకొల్పగా, దీనికి ప్రభుత్వం నుండి రూ. 1.50 లక్షల సబ్సిడీ లభించిందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా మాలేపూర్ తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు డిజిటల్ సేవలు చేరువవుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులతో ముచ్చటించి వారికి నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, TGB రీజినల్ మేనేజర్ గెర్మోజి నాయక్, LDM ఉత్పల్ కుమార్, CSC జిల్లా మేనేజర్ రాహుల్, సర్పంచ్ ప్రియాంక, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ జాతరలు దేశ సమైక్యతకు ప్రతీకలు.. బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాల అభివృద్ధి: మంత్రి సీతక్క





మంత్రి సీతక్కకు ఫోటోను అందజేస్తున్న మేస్త్రం వంశీయులు



నాగదేవత గుడిలో మంత్రి సీతక్క పక్కన అదిలాబాద్ కలెక్టర్ ఎస్పీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదివాసీల ఆరాధ్య దైవమైన కేస్లాపూర్ నాగోబా జాతరలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొనడం దేశ సమైక్యతకు, గొప్ప సంస్కృతికి నిదర్శనమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ, నాగోబా ఆలయంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు, మెస్రం వంశస్తులు, పూజారుల సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సాగునీరు, తాగునీరు కోసం నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారనీ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతమైన బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అటవీ ప్రాంతంలోని పురాతన దేవాలయాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసే అంశంపై మంత్రివర్గంలో చర్చించడం జరిగిందని, గోదావరి పుష్కరాల నాటికి ఈ దేవాలయాలను కలుపుతూ ఒక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేసి, భక్తులకు వసతులు కల్పించే ఆలోచనలో ప్రభుత్వం ఉందనీ అన్నారు. ఆదివాసీలు చెట్లను, పుట్టలను, నీటిని, జంతువులను పూజించడం ద్వారా ప్రకృతిని కాపాడుకుంటున్నారనీ, మెస్రం వంశస్తులు గంగాజలం తెచ్చి, ఎంతో నిష్ఠతో సంప్రదాయాలను పాటిస్తూ ఈ జాతరను నిర్వహించడం అభినందనీయమన్నారు. నాగోబా జాతర ఈ నెల 25తో ముగుస్తుండగా, 28వ తేదీన ఆసియాలోనే అతిపెద్దదైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమవుతుందని, ఈ మహా జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, భక్తులు, అధికారులు అందరూ తరలిరావాలని మంత్రి సీతక్క ఆహ్వానించారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు మంత్రినీ శాలువాతో సత్కరించి, నాగోబా చిత్రపటాన్ని అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, అదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, మెస్రం వంశీయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై ప్లకార్డులతో పోలీసుల ప్రచారం

ముధోల్ :అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్లో సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ట్రాఫిక్ నిబంధనలపై ప్రచారం నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల గురించి వాహనదారులకు తెలిసే విధంగా పోలీసులు అరైవ్ అలైవ్, డిఫెన్స్ డ్రైవింగ్, పై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీసులు, యువకులు, జర్నలిస్టులతో కలిసి ట్రాఫిక్ నిబంధనలపై వీడియో తీయించారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. ట్రాపిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచ బిట్ల పెర్సిస్, ఎసచవతీతీచ 2గంగాధర్ , తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి: రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి– మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం కమిషనరు, మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో తగు ఏర్పాట్లను చేయాలన్నారు. ఆర్వో, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణ గురించి చర్చించారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి తదితర బృందాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పురపాకల పరిధి లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎంత మంది సిబ్బంది అవసరం అవుతారో అంచనా వేసుకొని, తదనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్ల అవసరాలను బట్టి వాటిని ముద్రించేందుకు ఏజెన్సీలు గుర్తించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మున్సిపల్ కమిషనర్లు సివియన్ రాజు, నోడల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి




నాగదేవత గుడిలో మంత్రి సీతక్క పక్కన అదిలాబాద్ కలెక్టర్ ఎస్పీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మంత్రి సీతక్క కు స్వాగతం పలుకుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కేస్లాపూర్ నాగోబా జాతరకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క ని గుడి హత్నూర్ బై పాస్ వద్ద ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఈకరికర్మంలోయ సర్పంచ్ ల జిల్లా అధ్యాసకుడు అసిఫుల్లాఖాన్ గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీలా గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు కరుణాఖర్ ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల వారిగా చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రముఖులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభా వేదిక సమీపంలో అంబులెన్స్, అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు, అధికారులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనల కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ముస్లిం మత పెద్దలు మరియు అధికారులు పాల్గొన్నా దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ నెలలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మసీదుల దగ్గర ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా చూడాలన్నారు. మసీదులలో ఎప్పుడూ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి వివరాలు తెలిపేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి, ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కోరారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ , మైనారిటీ అధికారి మోహన్ సింగ్, ఆర్డీవో రత్నకళ్యాణి, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కుభీర్ :అమృత్ తెలంగాణ: భైంసా పట్టణంలో సోమవారం అర్ధరాత్రి ఆర్టీసీ బాస్ డిపో సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాలుగురు అక్కడిక్కడే మృతి చెందాగా ఒక్కరు తీవ్రంగా గాయపడ్డాడు. మరో ఇద్దరికి స్వల్ప గాయలతో బయట పడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ దిగ్భ్రాంతి కి గురియ్యారు.మంగళవారం కుప్టి, కుభీర్ గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుభీర్ కు చెందిన బొప్ప వికాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.చిన్న తనంలో వికాస్ మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.ఆయన తో పాట మండల అధ్యక్షులు బషీరు, వివేక్ పలువురు నాయకుల తదితరులు ఉన్నారు.

# ప్రజలు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్ రావు.

ఈ సంవత్సరం 20% రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
ప్రాణం తిరిగి రానిది, రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.
డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను నివారించవచ్చు.
ప్రజలు ట్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైన డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దు.
రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు నుండి 10 రోజులు పలు కార్యక్రమాలు.
"అరైవ్ అలైవ్" పోస్టర్ ఆవిష్కరణ
ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రారంభం
పాల్గొన్న జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వాహనదారులు,
డ్రైవర్లు, డ్రైవర్ యూనియన్లు, ప్రజలు, వ్యాపారస్తులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్ రావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లాలో "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమాన్ని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వాహనదారులు, డ్రైవర్లు, డ్రైవర్ యూనియన్లు, ప్రజలు, వ్యాపారస్తులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల సమక్షంలో లాంఛనంగా ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నుండి 10 రోజులపాటు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాటిక అనుకూలంగా పలు ప్రజాహిత కార్యక్రమాలను జిల్లా పోలీసు శాఖ నిర్వహించనున్నట్లు అందులో ప్రజలు, వాహనదారులు, డ్రైవర్లు, పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాన్ని తగ్గిద్దామని సమిష్టి కృషితో సాధ్యమవుతుందని పోలీసు శాఖ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అందులో భాగంగానే ఈరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్ రావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, ప్రమాదాలను నివారిస్తూ, ప్రాణ నష్టాన్ని తగ్గించాలని తెలియజేశారు. విద్యార్థులకు తెలిపిన సూచనలను, నియమాలను తల్లిదండ్రులకు తెలియజేసి వాటిని పాటించేలా ప్రోత్సహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేకమైన చర్యలను చేపడుతూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ఇతరులు పాటించే విధంగా ప్రోత్సహించాలని ఇతరులకు ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను తగ్గించవచ్చని ఒకవేళ ప్రమాదం సంభవించిన ప్రాణనష్టాన్ని తక్కువ చేసేలా డిఫెన్సివ్ డ్రైవింగ్ ను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వాటిని పాటించేలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 20% శాతం రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వవద్దని, 18 సంవత్సరాలు నిండని వారికి వాహనాలు నడిపే శక్తి ఆత్మస్థైర్యం మెలుకువలు ఉండవని తెలిపారు. సరైన సమయంలో లైసెన్స్ ని పొంది వాహనాలను నడపాలని సూచించారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రేష్ డ్రైవింగ్, లాంటివి జరగకుండా చేయకుండా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ



సమావేశానికి పాల్గొన్న ప్రజలు

ప్రాణం పోతే తిరిగి రాదని వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలు వాహనాలు నడపాలని తెలిపారు. ముఖ్యంగా రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న నిర్ణయాలను అభినందించారు. ట్రాఫిక్ పోలీస్ కటౌట్, హాట్స్పాట్ ల వద్ద తనిఖీలు చేస్తూ రాంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం, జిగ్జాగ్ పద్ధతి ద్వారా డ్రమ్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను అరికడుతున్న తీరును ప్రశంసించారు. మండలాలు వారిగా ప్రత్యేక లైసెన్స్ మేళాను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫచవతీతీచ ప్రశాంత్ బాజీరావు పాటిల్, జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, పరిపాలన ఏఎస్పి పి మౌనిక ఐపిఎస్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంద్రాల నగేష్, పీపీ సంజయ్ వైరాగరి, డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్, మాజీ డిసిసి చైర్మన్ అడ్డి భోజరెడ్డి, ఐఎంఏ ఆదిలాబాద్ అధ్యక్షుడు కళ్ళెం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుజాత, కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పోలీసు సిబ్బంది పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం

## 'అరైవ్ అలైవ్'తో వినూత్న ప్రచారం
## గాలిపటాలు ఎగురవేసిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి



గాలి పటాలు ఎగరవేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు పక్కన ఎస్ పి జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి: రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రతిపాదించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం మంగళవారం నిర్మల్ జిల్లా ఐ డి ఓ సి ప్రాంగణం లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై 'అరైవ్ అలైవ్' నినాదాలు రాసిన గాలిపటాలను ఎగురవేసి ప్రజలకు వినూత్నంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ఏకైక మార్గమని స్పష్టం చేశారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించడంతో పాటు, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేపడుతున్న ఈ అవగాహన ఉద్యమం ప్రజల్లో మంచి మార్పు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు సాంకేతికతతో పాటు అవగాహన కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద హై స్కూల్ డ్రైవింగ్ పై అవగాహన సదస్సు.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 20: మెట్ పల్లి పట్టణ మూలో నీ వివేకానంద విద్యనికేతన్ లొ డ్రైవింగ్ పై అవగాహన కల్పించిన ఆర్ టి ఓ రియాజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రియాజచవతీతీచట్లాడుతూ బైక్ పై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించాలని. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. కారు లో డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్ట్ పెట్టు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుగోపాల్ డైరెక్టర్ శ్రీహరి, స్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి పోలీసుల అలర్ట్...

## ముసుగు దొంగలు కనిపిస్తే మెట్ పల్లి పోలీసులకు సమాచారం ఇవ్వండి...



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 20: జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం పట్టణంలో మంగళవారం ద్విచక్ర వాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలో నుండి బంగారు గొలుసు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారని,దుండగులు మేరున్ కలర్ షర్ట్ తెలుపు రంగు షర్ట్, లతో పాటుమాస్క్ లు ధరించారని పట్టణంలో ఎక్కడైనా అనుమానస్పదంగా తిరుగుతున్నట్లయితే అప్రమత్తంగా ఉండలని 87126 56794, పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కిరణ్ కుమార్ ప్రకటన విడుదల చేశారు.

# జీవన్ రెడ్డిని కలిసిన నూతనంగా ఎన్నికైన ఆర్ఎంపీ, పిఎంపి కార్యవర్గ సభ్యులు.





జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 20: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఆర్ఎంపీ, పిఎంపి, అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఉప అధ్యక్షులు కార్యదర్శి కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రియ శీలకంగా పని చేసే వారు ఆర్ఎంపీ, పిఎంపిలని అన్నారు కరోన సమయంలో అత్యధిక సేవలు అందించిన వారు ఆర్ఎంపీ, పిఎంపి వైద్య సేవకులు అని అన్నారు. ఆర్ఎంపీ, పిఎంపి లకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు గత పది సంవత్సరాలలో శాసనసభలో శాసన మండలి లో ఈ అంశాన్ని పలు సార్లు ప్రసంగించాను అన్నారు గత ప్రభుత్వం చలనం లేదు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి కూడా 2 సంవత్సరాలు అవుతుంది కొంత జాప్యం కావడం వాస్తవం అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆర్ఎంపీ, పిఎంపి సమస్యలు పరిష్కరింపబడేలా చొరవతో పాటు వారికి ప్రతి ప్రోత్సాహం అందించే విదంగా ముఖ్యమంత్రి దృష్టికి సంబంధిత మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆర్ఎంపీ, పిఎంపి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై ఎస్పీకి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

నల్లగొండ .అమృత్ తెలంగాణ:సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ ని, బిఆరెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అవమానపరిచే విధంగా.. బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టమని, పార్టీ జెండా దిమ్మెలు కూల్చివేయాలని వ్యాఖ్యానించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు.. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీలో ఆందోళన కలిగించే విధంగా శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రాన్ని అందచేశారు. ఎస్పీని కలిసిన వారిలో.. శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి, జడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,



మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కొండూరు సత్యనారాయణ సయ్యద్ జాఫర్ జమల్ ఖాద్రి తదితరులు ఉన్నారు.

# పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

ఆలేరు :అమృత్ తెలంగాణ: పేదరిక నిర్మూలన కొరకు, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫి శాఖామంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైపు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా, ఇందిరా మహిళా శక్తి పథకం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ఆలేరు పట్టణంలో వైఎస్ఎన్ గార్డెన్లో నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, డిఆర్డిఓ కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ.. 427 గ్రామాలకు రెండు లక్షల పై చీలుకు చీరలు మహిళలకు



పంపిణీ చేశామన్నారు. ఆలేరు మున్సిపాలిటీలో 375 సంఘాలు ఉన్నాయని తెలియజేశారు. ఒక రూపాయి వడ్డీతో ప్రయోజనాలు, డిసెంబర్ 23 సంవత్సరం నుండి రూ.78 లక్షలు, 87 వేల 160 ఖాతాలలో పడ్డాయి. పొదుపుతోపాటు, జమ చేసిన డబ్బులు, తిరిగి మీ విఎల్ఎ ఫ్, టిఎల్ఎఫ్ సంఘాలకు ప్రభుత్వం చెల్లిస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు పూర్తిస్థాయిలో చీరలు పంపిణీ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, తాసిల్దార్ వి ఆంజనేయులు, పురపాలక కమిషనర్ బి శ్రీనివాస్, మేనేజర్ జగన్మోహన్, వి బి కే లు, పురపాలక సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండో రోజు అట్టహాసంగా కొనసాగిన నిర్మల్ ఉత్సవాలు:
## నిర్మల్ ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ఉత్సవాల్లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


పాల్గొన్న ప్రజలు





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రెండవ రోజు నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఉదయం నుంచి భారీ సంఖ్యలో నిర్మల్ పట్టణంతోపాటు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన సందర్శకులు పాల్గొన్నారు. స్టాల్స్ సందర్శించి, ఉత్సవాల వినోదాన్ని అనుభూతి చెందారు. చిన్నారులు కేరింతలు కొడుతూ ఉత్సాహంతో ఆటలు ఆడుకున్నారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు, సందర్శకులతో ఎన్టీఆర్ మినీ స్టేడియం కిక్కిరిసిపోయింది. మంగళవారం రాత్రి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. సెల్ఫీ పాయింట్ వద్ద చిన్నారులతో ఫోటోలు దిగారు. మిగిలిన మూడు రోజుల పాటు మరింత ఉత్సాహభరితంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు నిర్మల్ ఉత్సవాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**బారికేడింగ్, బందోబస్తు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి**

**భక్తులకు భద్రతకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పటిష్ట బందోబస్తు చర్యలు**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**






మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

అమృత్ తెలంగాణ బాసర న్యూస్ జనవరి 23న బాసరలో జరగనున్న వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని, ఈరోజు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా బారికేడింగ్, ప్రత్యేక క్యూలైన్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు విధులు పకడ్బందీగా అమలు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి, రూట్ మ్యాపింగ్ చేసి వాహనాలను దారి మళ్లించే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓతో మాట్లాడిన జిల్లా ఎస్పీ, క్యూ లైన్ల నిర్వహణ, లడ్డు కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణ,వంటి అంశాలపై చర్చించారు.వసంత పంచమి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, శాంతి భద్రతల పరిరక్షణకు తగిన బలగాలతో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎలాంటి

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, భక్తులకు సురక్షిత వాతావరణంలో దర్శనం కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలియ జేయడం జరిగింది.

## స్పందించకుంటే నల్ల జెండాలతో ఎమ్మెల్యేను అడ్డుకుంటాం..

ఊరుకొండ అమృత్ తెలంగాణ:అసెంబ్లీ సాక్షిగా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని.. ఎమ్మెల్యే స్పందించకుంటే నల్ల జెండాలతో అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని జేఏసీ నాయకులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్, తాడెం చిన్నా లు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జేఏసీ నాయకులు, మాజీ సర్పంచ్ వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ అధ్యక్షతన అఖిలపక్ష జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు 10వరోజుకు చేరుకున్నాయి. 10వరోజు దీక్షలో భాగంగా జేఏసీ నాయకులు నల్లజెండాలు పట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఊరుకొండ మండలంలోని ప్రజలందరూ ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఊరుకొండ మండల ప్రజలు ఓట్లేస్తే గెలిచి ఎమ్మెల్యే అయినప్పటికీ.. ఊరుకొండ మండల ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టడం లేదని వాపోయారు. ఎమ్మెల్యే అయి రెండు సంవత్సరాలు దాటిన ఊరుకొండ మండలానికి ఒరగబెట్టింది ఏమీలేదని.. అభివృద్ధి కార్యక్రమాల మీద చిత్తశుద్ధి లేదని.. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజల ఓట్లకొరకు కనీస అవగాహన లేకుండా.. ప్రజల అభిప్రాయం లేకుండా..మీ ఇష్టానుసారంగా..

## రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభం

బల్మూరుమండల అమృత్ తెలంగాణ: కేంద్రం బల్మూరు సమీపాన నిర్మించనున్న ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వ భూమిలో పనులు ప్రారంభించామని సంబంధిత రైతులతో మాట్లాడి వారు ఒప్పుకున్న తర్వాతనే మిగతా పనులు జరుగుతాయని అధికారులు నిర్మాణ కాంట్రాక్టర్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగానే రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. రైతులు ముందుకు వచ్చి సామరస్యంగా ఒప్పుకోవాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు. ప్రారంభ పనుల సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

## నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!



కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్థం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్థం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్థం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

## నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.


మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com